## రాష్ట్రంలో తొలిసారిగా

# యూత్ పార్లమెంట్

- సామాజిక, ఆర్థిక అంశాలపై పట్టు ఉన్న యువతకు పార్లమెంట్ సభ్యులుగా ఎదిగే ఛాన్స్
- పార్లమెంట్ సభ్యులుగా ఎదగడానికి ఆసక్తి ఉన్న యువతకు అక్టోబర్‌లో సిటిజన్ యూత్ పార్లమెంట్
- ఓయూ వేదికగా అక్టోబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న యూత్ పార్లమెంట్ సమావేశం
- రాష్ట్రాల వారీగా కొనసాగుతున్న యూత్ పార్లమెంట్ సమావేశాలు
- వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించే నేషనల్ లెవల్ యూత్ పార్లమెంట్‌కు 543 మంది యూత్ సభ్యులు ఎంపికయ్యే అవకాశం
- తొమ్మిదేండ్ల తెలంగాణలో అభివృద్ధి, యూనిఫామ్ సివిల్ కోడ్, ఉమెన్ రిజర్వేషన్లపై చర్చ

సిటీబ్యూరో, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ) : 'మీరు భారత పార్లమెంట్ సభ్యులు కావొచ్చు.. పార్లమెంట్‌లో మీ వాగ్ధాటితో దేశం మొత్తాన్ని ఆకర్షించవచ్చు.. అందుకు మొదటి అడుగు.. సిటిజన్ యూత్ పార్లమెంట్' వేదికవుతుంది. ఈ సిటిజన్ యూత్ పార్లమెంట్ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్నారు. అందుకోసం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా నిలిచింది. ఉస్మానియా యూనివర్సిటీ సౌజన్యంతో సిటిజన్ ఇండియా సంస్థ నిర్వహిస్తున్న సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న యువత పార్లమెంట్‌లో మాదిరిగానే ప్రజా సమస్యల గురించి దేశం మొత్తాన్ని ఆకర్షించేలా యథేచ్ఛగా చర్చించే అరుదైన అవకాశం ఇది.

దేశానికి సంబంధించిన అభివృద్ధి అంశాలు మొదలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, వైద్యం, సంక్షేమం వంటి అన్ని రకాల రంగాలపై అవగాహన ఉన్న యువత తమ తమ భావాలు, ఆలోచనలు, పార్లమెంట్ మాదిరిగానే ఇక్కడ చర్చించి అవకాశం యువతకు ఈ సంస్థ కల్పిస్తుంది. 18 నుంచి 40 సంవత్సరాల వయసు ఉన్న స్త్రీలు, పురుషులు ఎవరైనా యూత్ పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశాన్ని నిర్వాహకులు కల్పిస్తున్నారు. ఈ వేదికను ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు సిటిజన్ ఇండియా సీఈవో స్వాతి చంద్రశేఖర్ తెలిపారు. యూత్ పార్లమెంట్ వేదికలో కేవలం యువతతో పాటు ఎందరో నిష్ణాతులు, ప్రొఫెసర్లు, రాజకీయనాయకులు పాల్గొంటారు. పార్లమెంట తరహాలో అన్ని రకాల పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొనున్నారు.

అక్టోబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో మొత్తం మూడు అంశాలను ప్రధానంగా చర్చించనున్నారు. వాటిలో తెలంగాణ అంశాన్ని ప్రధానంగా ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు, వచ్చిన తర్వాత అభివృద్ధి ఎలా జరిగింది, వ్యవసాయం ఎలా బాగుపడింది, రైతుల కోసం అమలు పరుస్తున్న రైతుబంధు పథకం ఎలా అమలవుతుంది..? ఈ పథకం వల్ల రైతులకు కలుగుతున్న లాభాలు? వంటి అంశాలై ప్రత్యేకంగా చర్చించనున్నారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా ఎలా నిలువగలిగింది వంటి అన్ని కోణాల్లో ఈ పార్లమెంట్‌లో చర్చించడానికి యువతకు అవకాశం కల్పించనున్నారు. రెండో అంశంగా యూనిఫారం సివిల్ కోడ్‌ను తప్పనిసరిగా అమలు చేయాలి అన్న అంశాన్ని ఈ వేదిక ద్వారా చర్చించనున్నారు. మూడో అంశంగా మహిళా బిల్లు గురించి చర్చించనున్నారు. యూత్ పార్లమెంట్‌లో రాష్ట్రంలోని ఓయూ, కాకతీయ, శాతవాహన, జేఎన్‌టీయూ వంటి పలు రకాల యూనివర్సిటీల నుంచి అనేక మంది విద్యార్థులు కూడా హాజరుకానున్నారు.

ఈ విధంగా రాష్ట్రాల వారీగా నిర్వహించనున్న యూత్ పార్లమెంట్ వేదికల ద్వారా దేశవ్యాప్తంగా 543 మందిని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీవేదికగా నిర్వహించనున్న నేషనల్ లెవల్ యూత్ పార్లమెంట్‌లో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తున్నారు. అంటే ప్రస్తుతం భారత పార్లమెంట్‌లో ఎంత మంది ఎంపీ సభ్యులు ఉన్నారో.. ఆ సంఖ్య ప్రకారమే ఇక్కడ అభ్యర్థులను ఎంపిక చేసే కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగా తెలంగాణలో 17 మంది యూత్ పార్లమెంట్ సభ్యులుగా ఏపీలో 25 మంది, ఈ విధంగా రాష్ట్రాల వారీగా యూత్ పార్లమెంట్ సభ్యులను ఎంపిక చేయనున్నారు. ఇందులో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న యువత/విద్యార్థులు ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అక్టోబర్ 4 వరకు గడువు విధించారు. రిజిస్ట్రేషన్ కోసం http://forms.gle/3rshpgfR5fe4ACUa9 పోర్టల్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు 9319256888ను సంప్రదించాల్సి ఉంది.



వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న మైలారం సిద్దేశ్వరగౌడ్

## తిమ్మాపూర్ లడ్డూ రూ.1,00,116

కొత్తూరు, సెప్టెంబర్ 30 : తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వినాయకుడి లడ్డూను తిమ్మాపూర్‌కు చెందిన మైలారం సిద్దేశ్వరగౌడ్ రూ.1,00116లకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, గ్రామస్తులు హాజరయ్యారు.

## లడ్డూ వేలంపాటలో హ్యాట్రిక్

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 30 : రావులపల్లి గ్రామంలో వినాయకుడి లడ్డూను ముడిమ్యాల పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్ మూడు సంవత్సరాలుగా వేలం పాటలో కైవసం చేసుకుంటున్నారు. 2021లో రూ.లక్షా11వేలు, 2022లో రూ.2లక్షల11వేలు, 2023లో రూ1,73,999లకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. గణేశ్ ప్రసాదం వేలంపాటలో దక్కించుకోవడం అదృష్టమన్నారు.



లడ్డూను కైవసం చేసుకున్న కేసారం నరేందర్

# అల్లరి

ALLARI

### చెప్పుకోండి



1. భారతదేశంలో పగులు లోయలో ప్రవహించే నదులు ఏవి?
2. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రంప తిరుగుబాటు నాయకుడు ఎవరు?
3. మానవ శరీరంలోని రక్తంలో ఐరన్ శాతం ఎంత?

### గుర్తించండి

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| O | R | M | G | U | T | E | N | T |
| P | T | T | S | S | H | O | V | O |
| E | I | A | T | U | R | T | L | E |
| U | C | R | P | K | I | T | G | N |
| K | K | F | E | O | V | U | A | E |
| W | E | I | S | V | O | L | O | L |
| H | T | H | U | M | E | I | C | P |
| R | S | L | S | T | A | P | E | N |
| N | T | I | G | E | R | S | S | N |

కింది పదాలు ఈ గడుల్లో ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించండి.

TICKETS, TURTLE, TIGER, TENT, TULIPS

### పెద్దల మాట



గొప్పదనం బలంలో లేదు. ఆ బలాన్ని వాడుకోవడంలో ఉంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్





**డిసెంబర్** నెల కావడంతో విపరీతమైన చలి వేస్తున్నది. ఇంట్లో పడుకున్న రాము.. చలికి గజగజా వణుకుతున్నాడు. అమ్మ తెచ్చిన దుప్పటి కప్పుకొని ముడుచుకుని పడుకున్నాడు. కిటికీలోంచి ఈదురు గాలులు వీస్తుంటే, చలి ఇంకా ఎక్కువ కాసాగింది. అందుకే, కిటికీలు మూద్దామని వెళ్లాడు. కిటికీ తలుపులు మూస్తుండగా, తమ ఇంటి పక్కనే ఉన్న చింతచెట్టు కింద ఓ ముసలవ్వ కనిపించింది. ఆ అవ్వ చలికి వణుకుతూ, చాలీచాలని దుప్పటి కప్పుకొని ముడుచుకుని పడుకున్నది. ఆ దుప్పటికి అక్కడక్కడా రంధ్రాలు ఉన్నాయి. దాంతో ఆ అవ్వ ఇంకా వణికిపోతున్నది. ఆ దృశ్యాన్ని చూసి రాము చలించిపోయాడు. 'ఇంత చలిలో ఎలా ఉంటుందో పాపం!' అనుకుంటూ, ఆ అవ్వ గురించే ఆలోచిస్తూ ఎప్పటికో నిద్రపోయాడు. మరుసటి రోజు తను ఎప్పటినుంచో జమచేసిన గల్లాపెట్టె తాళం తీశాడు. పైసలన్నీ లెక్క పెడితే.. వెయ్యి రూపాయల దాకా ఉంది. వెంటనే ఆ డబ్బు తీసుకుని వెళ్లి, ఓ మంచి దుప్పటి కొన్నాడు. దాన్ని తీసుకువచ్చి చెట్టు కింద ఉన్న అవ్వకు ఇచ్చాడు. దాన్ని చూసిన ఆ అవ్వ కళ్లలో ఆనంద బాష్పాలు రాలాయి. అప్పుడే ఇంటికి వచ్చిన రాము అమ్మానాన్న.. ఇంట్లో గల్లాపెట్టెలో డబ్బులు లేక పోవడం చూసి కంగారు పడ్డారు. ఇంతలో ఏవో మాటలు వినిపిస్తుంటే.. కిటికీలోంచి బయటికి చూశారు. వాళ్లకు చెట్టు కింద రాము, అవ్వ కనిపించారు. ''అవ్వా! ఈరోజు నుంచి నీకు చలి ఉండదు. దీన్ని చక్కగా కప్పుకొని నిద్రపో!'' అన్నాడు రాము. ''చల్లగా ఉండు నాయనా!'' అంటూ దీవించింది అవ్వ. అది చూసి రాము తల్లిదండ్రులు.. చిన్న వయసులోనే తమ కొడుకు చేస్తున్న మంచి పనికి ఎంతో సంతోషించారు.

- కనుమ ఎల్లారెడ్డి

### పూరించండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.



_an



_rab

### పదసృష్టి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

**Around**

Ex : Run



### దారి చూపండి

పిల్ల ఎలుగుబంటి.. తన తల్లిని చేరే మార్గం చెప్పండి.




### చిటికె హ్యాండ్స్

మణికంఠ అనితేజ్

ఎల్లారెడ్డి.





### టంగ్ ట్విస్టర్స్

Near a ear, a nearer ear,
a nearly eerie ear.

జవాబులు : 1. సట్లెజ్, బియాస్, 2. అల్లూరి సీతారామరాజు, 3. 60-70 శాతం, పూరించండి : CAN, CRAB

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com